# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు – II

## 8వ తరగతి - తెలుగు

విద్యార్థి పేరు : ...................... ....................        సమయం : $2\frac{1}{2}$ గం॥

రోల్ నెంబర్ : ........................................

| విద్యాప్రమాణం | I | II | III | IV | V | VI | VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

**I. 'సురవరం ప్రతాపరెడ్డి' పాఠంలో మొదటి రెండు పేరాలు వినిపించి, కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పించండి?**

1. సురవరం ప్రతాపరెడ్డి గారు ఎప్పుడు జన్మించారు?
2. సురవరం ప్రతాపరెడ్డి గారు ప్రారంభించిన పత్రిక ఏది? అది ఎప్పుడు ప్రారంభించబడింది?
3. గోల్కొండ పత్రిక ఏ యే వారాలలో వెలువడుతుండేది?
4. నేడు వెలువడుతున్న కొన్ని పత్రికల పేర్లు తెలుపండి?

**II. కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

**(అ). కింది పద్యాన్ని చదివి, భావాన్ని రాయండి.**

ఆరంభింపరు నీచ మానవులు విఘ్నాయాస సంత్రస్తులై
ఆరంభించి బరిత్యజింతురు విఘ్నాయత్తులై మధ్యముల్
ధీరుల్ విఘ్ననిహన్య మానులగుచున్ ధృత్యున్నతోత్సాహులై
ప్రారబ్ధార్థము లుజ్జగింపరు సుమీ ప్రజ్ఞానిధుల్ గావునన్

**(ఆ) కింది పేరాను చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

వాలంటీన్ హవే ప్రపంచంలో మొట్టమొదటి అంధుల ప్రత్యేక పాఠశాలను 1784లో ప్యారిస్‌లో స్థాపించాడు. ఆయన తన పాఠశాలలోని విద్యార్థులు అక్షరాలను చేతితో తడిమి గుర్తు పట్టేటట్లుగా కాగితంపై ఉబ్బెత్తుగా వచ్చేటట్లు చేసేవాడు. దీనిని 'లైన్ టైప్' అని పిలిచేవాళ్ళు. ఈ విధంగా హవే ప్రపంచంలోని మొట్టమొదటి అంధుల పాఠశాల నిర్మాతగా పేరు గాంచాడు.

**ప్రశ్నలు:**

1. ప్రపంచంలో మొట్టమొదటి అంధుల పాఠశాల ఎప్పుడు ? ఎక్కడ స్థాపించారు?
2. లైన్ టైప్ అంటే ఏమిటి?
3. అంధుల విద్యాభ్యాసం ఏ లిపిలో కొనసాగుతుంది? దాని నిర్మాత ఎవరు?
4. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మీరు ఎలా సహాయపడతారు?

**(ఇ) కింది పేరాను చదివి, 4 ప్రశ్నలు తయారు చేయండి.**

పోతన 15వ శతాబ్ధికి చెందిన కవి. తెలుగులో భాగవతం రచించాడు. భోగినీ దండకం, వీరభద్రవిజయం అనే రచనలు కూడా ఇతనివే. వ్యాసుడు సంస్కృతంలో రచించిన భాగవత పురాణానికి పోతన భాగవతం ఆంధ్రీకరణం. దీనిలో 12 స్కంధాలున్నాయి. భాగవతంలోని దశమస్కంధంలో శ్రీకృష్ణుని బాల్య క్రీడలు ఎంతో మనోహరంగా వర్ణింపబడ్డాయి. ఇతని శైలి అతి మధురమైంది. పాఠకుల ఆదరణను చూరగొన్న కావ్యం భాగవతం.

**III. కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

**(అ) కింది లఘు ప్రశ్నలలో ఏవైనా మూడింటికి సమాధానాలు రాయండి.**

1. విద్య గొప్పతనం ఎలాంటిది?
2. పాండవుల గురించి కృష్ణునితో ద్రౌపది ఏమన్నది?
3. మనుష్యులు పూవులను ఎన్ని రకాలుగా ఉపయోగిస్తారు?
4. మూడుతరాలు పాఠంలో రచయితకు, ఆయన భార్యకు జరిగిన సంభాషణను క్లుప్తంగా రాయండి?
5. బ్రెయిలీ లిపికి గుర్తింపు ఎలా లభించింది?

**(ఆ) కింది వ్యాస రూప ప్రశ్నలలో ఏవైనా రెండింటికి సమాధానాలు రాయండి.**

6. చల్దులారగించుట పాఠ్య భాగ సారాంశాన్ని మీ సొంత మాటలలో రాయండి?
7. లేఖ పాఠ్యాంశం ఆధారంగా మీ గ్రామం / ప్రాంతంలో తాగునీటి సమస్య లేదా వీధి దీపాల సమస్యల గురించి సంబంధిత అధికారికి లేఖ రాయండి?
8. కాంక్ష కవిత ద్వారా కవి ఏమి ఉద్దేశిస్తున్నాడు?

## IV. కింది వాటికి అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

### (అ) కింది పదాలకు అర్థాలు రాసి వాటితో సొంత వాక్యాలు రాయండి.

1. పోటు : ..........................
2. సంగడీలు : ..........................
3. బెగడక : ..........................
4. మక్కువ : ..........................

### (ఆ)కింది వాక్యాలలో గీత గీచిన పదాలకు అదే అర్థం వచ్చే రెండు పదాలను రాయండి.

1. ధాత్రిపై ఎన్నో జీవరాశులు నివసిస్తున్నాయి.
2. పంటలు పండాలంటే **జలం** ఉండాలి.
3. శ్రీరాముడు దశరథుని **పుత్రుడు.**
4. వీధి దీపాలు లేకపోతే వీధులలో **చీకటి** అలుముకుంటుంది.

### (ఇ) కింది పదాలను ఒకే వాక్యంలో ఉపయోగిస్తూ వాక్యాలు రాయండి.

1. విద్య - కీర్తి
2. చెట్లు - వర్షాలు
3. యుద్ధం - నష్టం
4. దేశం - భాష

## V. కింది ప్రశ్నలలో ఏదైనా ఒకదానికి సమాధానం రాయండి.

1. ద్రౌపది నివేదన పాఠ్యాంశం ఆధారంగా శ్రీకృష్ణునికి ద్రౌపదికి మధ్య సంభాషణలు రాయండి?

   ఉదా.. శ్రీకృష్ణుడు:- అమ్మా! మీ తరుపున కౌరవ సభకు రాయబారిగా వెళ్ళుతున్నాను. నీవేమైనా చెప్పదలచుకున్నావా?

   ద్రౌపది:- ఓ కృష్ణా !......................................................................

2. 'కవల పిల్లలు' కథను విన్నారు కదా ! మీకు తెలిసిన ఇటువంటి మరోకథను సొంతమాటాల్లో రాయండి?

3. కింది పేరాను చదవండి. దానికి అనుగుణంగా చిత్రాన్ని గీయండి ఆ చిత్రాన్ని వర్ణిస్తూ సొంతమాటల్లో రాయండి?

అది ఒక పాఠశాల. పాఠశాల ఆవరణలో రకరకాల పూల మొక్కలు. పూలపై ఎగురుతున్న సీతాకోక చిలుకలు. పచ్చని పచ్చిక మధ్యలో ఎగురుతున్న జాతీయ పతాకం. పతాకం నుండి పడుతున్న పూలు.

## VI. కింది ప్రశ్నలలో ఏదేని ఒకదానికి సమాధానం రాయండి.

1. 'హాస్యం' పాఠంలో మీకు నచ్చిన హాస్య సన్నివేశం ఏది? అది ఎందుకు నచ్చిందో తెలపండి?
2. లూయీ బ్రెయిల్ 'బ్రెయిలీ లిపి'ని రూపొందించి ప్రపంచ కీర్తిని పొందాడు కదా! అటువంటి మంచి పనులు చేసిన వ్యక్తుల గురించి చెప్పండి?
3. చల్దులారగించుట పాఠంలో మీకు నచ్చిన పద్యమేది? అది ఎందుకు నచ్చిందో తెలపండి?

## VII. కింది వాటికి అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

(అ) కింది పదాలను విడదీయండి. సంధి పేరు రాయండి.

1. పడితిరింకేలా =
2. విద్యార్థి =
3. దశేంద్రియ =
4. ముచ్చటాడు =

### (ఆ) కింది పదాలకు విగ్రహవాక్యాలు రాసి, సమాసం పేరు రాయండి.

1. రమ్య స్థలము =
2. నాటక ప్రదర్శన =
3. వైతరణీ నది =
4. మూడు సమస్యలు =

**(ఇ) కింది వాటికి అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

1. **ధూర్జటి** శ్రీకాళహస్తీశ్వర శతకాన్ని రచించాడు. (ఏ భాషాభాగం)
2. శ్రీమతి చిట్టెమ్మ ఊరికి వెళ్ళింది.

   శ్రీమతి చిట్టెమ్మ తాతగారిని కలిసింది.

   (పై వాక్యాలు కలిపి ఒకే వాక్యంగా రాయండి.)
3. గోపబాలకులు, పద్మంలోని తామరదుద్దు చుట్టూరా ఉన్న రేకులలాగా కృష్ణుని చుట్టూ కూర్చున్నారు.

   (పై వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి రాయండి.)
4. ఓట యొకింతయేనియు సుయోధను చిత్తము నందు లేదునీ.

   (పై పద్య పాదానికి గురు లఘువులు గుర్తించండి.)